# సామ

రాష్ట్రంలో సామను వర్షాధారంగా సాగు చేస్తారు.

**విత్తే సమయం :** జూన్ నుండి జులై 15 వరకు విత్తుకోవచ్చును.

**నేలలు :** తేలికపాటి ఎర్రటి ఇసుక నేలలు

**రకాలు**

కో-2 అనే రకం 80-85 రోజులలో కోతకు వస్తుంది. ఓ.యల్.యం 203, ఓ.యల్.యమ్ 36 మరియు ఓ.యల్.యమ్ 20 అనే రకాలు 100-150 రోజులలో కోతకు వస్తాయి.

**విత్తన మోతాదు :** ఎకరానికి 3.2 కిలోల విత్తనం సరిపోతుంది.

**విత్తనశుద్ధి :** ఒక కిలో విత్తనానికి 2 గ్రాముల కార్బెండిజిమ్ లేదా 3గ్రా. కాప్టాన్ / థైరమ్‌తో గాని కలిపి విత్తుకోవాలి.

**విత్తడం :** విత్తనాన్ని వరుసల మధ్య 25 సెం.మీ మరియు మొక్కల మధ్య 7.5 సెం.మీ. ఎడంగా గొర్రుతో విత్తుకోవాలి.

**ఎరువులు :** ఎకరానికి 2 టన్నుల పశువుల ఎరువును ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. ఎకరాకు 8 కిలోల నత్రజని, 8 కిలోల భాస్వరం మరియు 8 కిలోల పొటాష్‌ను విత్తేటప్పుడు వేయాలి.

**అంతరకృషి :** విత్తిన రెండు వారాల్లోపుగా ఒత్తుగా ఉన్న మొక్కలను తీసివేయాలి. విత్తిన 20-25 రోజుల తర్వాత కలుపు మొక్కలను దంతితో అంతరకృషి చేసి తీసివేయాలి.

సామ పంట సాగుపై మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన చిరునామా :
**ప్రిన్సిపల్ సైంటిస్ట్ (చిరుధాన్యాలు), వ్యవసాయ పరిశోధనా స్థానం,**
**పెరుమాళ్లపల్లె-517 505, చిత్తూరు జిల్లా. ఫోన్ నెం. (0877)- 2276240**